కర్నూలు I నంద్యాల
వార్త
3 మే , 2024 శుక్రవారం పేజీలు 4

# ప్రజాసేవ కోసమే.. రాజకీయాల్లో..!

**- వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు**



**కర్నూలు న్యూసిటి, మే 2, ప్రభాతవార్త:** ప్రజాసేవ కోసమే తాను రాజకీయాల్లో ఉన్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ తెలిపారు. నగరంలో ఆయన కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రజాక్ అధ్వర్యంలో 46వ వార్డుకు చెందిన వైసీపీ నేతలు రామరాజు, సులేమాన్, నాగరాజు, అంజి తదితరులు టిడిపి పార్టీలో చేరారు. అనంతరం విద్యానగర్‌కు చెందిన కిరణ్, అనంతమ్మ, ఆజయ్, మాధవి, లలితమ్మలు రాజేష్ అధ్వర్యంలో టీజీ భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీలో చేరినవారందరికి ఆయన ధన్యవాదాలుతెలిపారు. కులం, మతం పక్కన పెట్టి కర్నూలు ప్రజాసేవలో తామున్నామన్నారు. 40 సంవత్సరాలుగా కర్నూలులో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికలకు 45 రోజుల ముందే ఓ వ్యక్తి వచ్చి గెలిపించండి, సేవ చేస్తామంటే నమ్మొద్దని ఆయన కోరారు. తన తండ్రిలాగ తాను కూడ కర్నూలు ప్రజలకు మంచి చేస్తామన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని 6 గ్యారెంటీ పథకాలు తీసుకువచ్చామన్నారు. తాను గెలిచి తమ ప్రభుత్వం వచ్చాక 6 గ్యారెంటీలు తప్పక అమలు చేస్తామన్నారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే తన పనితీరు ఎంటో ప్రజలందరికి తెలుస్తుందన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు నగరం సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. టీజీ భరత్‌ను గెలిపిస్తే ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఓటు కూడ వేయవద్దనంటున్న గొప్ప నాయకుడు టీజీ భరత్ అని నాగరాజు అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసులు, నాగరాజు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తేదేపా మ్యానిఫెస్టో.. అన్ని వర్గాలకు అనుకూలం..!

**: తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య**



**నందికొట్కూరుటౌన్, మే 2, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉందని నందికొట్కూరు నియోజక వర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయసూర్య మాట్లాడుతూ బీసీ, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు 50 సంవత్సరాలకే నాలుగు వేల రూపాయల పెన్షన్, దివ్యాంగులకు రూ.6వేలు పెన్షన్, మైనారిటీలకు రూ.5లక్షల వరకు వడ్డీ లేని రుణం, హజ్ యాత్రకు లక్ష రూపాయల నగదు, ఇమామ్, మౌసంలకు రూ.10వేలు, ఐదు వేల రూపాయల జీతభత్యాలు అందజేసి అన్ని వర్గాల ప్రజలకు తేదేపా అండగా నిలుస్తుందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరుగకపోగా స్థాయిని మించి అప్పులు చేయడంతో రాష్ట్ర ప్రగతి కుంటుపడిందన్నారు. వైసీపీ ప్రకటించిన మ్యానిఫెస్టోలో పస లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతభత్యాలు అందజేయలేని వైసీపీ ప్రభుత్వం ఇక సామాన్య ప్రజల బాగోగులు ఏమి చూస్తుందని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, మద్దిలేటి, శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "హస్తం"లో.. అసంతృప్తి..!

- కర్నూలు డిసిసిలో అంతర్యుద్ధం
- పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ కొత్తవారేనంటూ వివాదం
- ఇంతకాలం పార్టీలో ఉన్న వారికి గుర్తింపు లేదా..?
- మహిళా విభాగంపై చిన్న చూపు



**హస్తం పార్టీలో అసంతృప్తి మిన్నంటుతోంది. ఒకరు.. ఇద్దరు అసంతృప్తిలో ఉన్నారు అనుకుంటే పొరపాటు. కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నాయకుల వరకు చాలామందిలో అసంతృప్తి నెలకుంది. రాష్ట్ర విభజనతో రాష్ట్రంలో జీవం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడిప్పుడే తిరిగి ప్రాణం పోసుకుంటుంది. ఈ పరిస్థితులలో ఈ అసంతృప్తులు పార్టీకి తీరని నష్టాన్ని తీసుకొస్తాయి. ఈ దఫా రాష్ట్రంలో విజయావకాశాలపై స్పష్టత లేనప్పటికీ... క్షేత్రస్థాయి నుంచి కార్యకర్తలతో పాటు, ద్వితీయశ్రేణి నాయకులు సైతం ఎన్నికల బరిలో పనిచేస్తున్నారు. అలాంటివారికి సరైన సహకారం, గుర్తింపు లేకుండా అధిష్టానం ఏకపక్షంగా పని చేస్తోందని అసంతృప్తి వెలిబుచ్చుతున్నారు. పీసీసీ చీఫ్ సీట్ల కేటాయిం చడంలో ఇంత కాలం పార్టీలో ఉన్న వారిని పరిగణనలోకి తీసుకోలేదనే విమర్శ బహిరంగంగా విన్పిస్తోంది. అసలు డీసీసీల ప్రమేయమే లేకుండా సీట్లు కేటాయిండం ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో.. కేవలం షర్మిలకు మాత్రమే చెల్లిందనే చర్చ బహిరంగంగా జరుగుతోంది. ఇది పార్టీనిబలపరచడమా..? బలహీనపరచడమా..?**

**కర్నూలు, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలిచింది. అలాంటి పార్టీ రాష్ట్ర విభజన సమయంలో తీసుకున్న నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్తి వ్యతిరేకతను మూట గట్టుకుంది. అలాంటి పార్టీని తిరిగి నిలబెట్టడంలో కార్యకర్తలే కీలకం అనడంలో సందేహం లేదు. క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి... గల్లి గల్లి లో చిన్న చిన్న గుంపులను తయారుచేసి... నియోజకవర్గ స్థాయి.. జిల్లా స్థాయి.. రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలపరిచేది కార్యకర్తలేననడంలో సందేహం లేదు. అలాంటి కార్యకర్తలకు గుర్తింపు లేదనేది... ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న వివాదం. ప్రధానంగా కర్నూలు జిల్లా వరకు తీసుకుంటే... కర్నూలు జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులందరూ కాంగ్రెస్ పార్టీకి కొత్త వారే. ఇక్కడ ఇంతకాలం పార్టీలో కొనసాగిన వారు సీట్లు ఇస్తారని ఆశ పెట్టుకున్నారు. అందుగ్గాను గడచిన ఐదు సంవత్సరాలు ఆయా నియోజకవర్గాల పరిధిలో పార్టీ పనులు చేశారు. చివరకు కొత్త వారికి సీట్లు ఇవ్వడంతో... ఐదేళ్లపాటు పార్టీని నడిపించి ఖర్చుపెట్టిన నియోజకవర్గ స్థాయి నాయకులు డీలా పడిపోయారు. ఇతర పార్టీలలో అవకాశం ఉన్నా కేవలం కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని నిలబడ్డందుకు మాకు తగిన శాస్తి జరిగిందని... ఇది ఒక గుణపాఠంగా తీసుకుంటామని బహిరంగంగా చెబుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ టికెట్లు పొంది అభ్యర్థులుగా బరిలో నిలిచిన వారు కాంగ్రెస్ పార్టీలో ఇంతకాలం ఉన్న క్యాడర్ను పక్కన పెడుతున్నారని విమర్శ వినిపిస్తోంది. కొందరు నాయకులు కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తలను పెద్దగా పట్టించుకోవడంలేదని... ఎన్నికలు దగ్గర పడుతున్నా వారితో ప్రచారం చేయించడంలో కానీ.. ఇతర అవసరాల లో కాని వారిని వాడుకోవడం లేదని... వ్యక్తిగత క్యాడర్‌ను రంగంలోకి దింపారని విమర్శ వినిపిస్తోంది.

• వివరాలు 2లో

# ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

**- జాయింట్ కలెక్టరు టి రాహుల్ కుమార్‌రెడ్డి**



**నంద్యాల, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుంచి గాంధీచౌక్ వరకు స్విప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటు హక్కుపై ఓటర్లకు అవగాహన ర్యాలీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జేసి 139-నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ అధికారి రిటర్నింగ్ అధికారి టి రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టరు అదేశాల మేరకు అన్నిపోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించామని ఓటర్లందరు ఈనెల 13వ తేదిన పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2019 ఎన్నికల్లో నంద్యాల పట్టణంలో 70 శాతం మాత్రమే పోలింగ్ జరిగిందని ఈఎన్నికల్లో 85 నుంచి 90 శాతం పోలింగ్ నమోదు కావాలన్నారు. మద్యం, నగదు, ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా తము ఓటు హక్కును జాగ్రత్త వినియోగించుకోవాలన్నారు. 18-19 సంవత్సరాల మధ్య వయసున్న ఓటర్లుగా నమోదు చేసుకున్నవారందరు పోలింగ్‌లో పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. బూత్‌స్థాయి అధికారులతో ఓటరు స్లిప్‌లు ఇంటింటికి పంపిస్తామని ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతిఓటరు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న అధికారులు ప్రజలందరి చేత ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నిరంజన్‌రెడ్డి, తహసిల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో 25 లోక్ సభ, 175 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేసే..

# అభ్యర్థుల జాబితా ఖరారైంది

**నంద్యాల, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 25 లోక్ సభ, 175 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేసే అభ్యర్థుల జాబితా ఖరారైనట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఒక ప్రకటనలో వెల్లడించారు. లోక్ సభ స్థానాల్లో 454 మంది బరిలో ఉండగా, అసెంబ్లీ స్థానాల్లో 2,387 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఆయన వెల్లడించారు. అత్యధికంగా విశాఖ లోక్ సభ స్థానంలో 33 మంది అభ్యర్థులు నిలవగా, అత్యల్పంగా రాజమహేంద్రవరం పార్లమెంటరీ స్థానం నుంచి 12 మంది నిలిచారని తెలిపారు. శాసన సభ స్థానాల విషయానికోస్తే తిరుపతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యధికంగా 46 మంది పోటీచేస్తుండగా అత్యల్పంగా చోడవరం నుంచి ఆరుగురు అభ్యర్థులు మాత్రమే పోటీపడుతున్నారని వివరించారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 40 మంది పోటీలో ఉండడం గమనార్హం.




### ప్రచారం కన్నా పోల్ మేనేజ్‌కు..

# ప్రాధాన్యత ఇస్తున్న పొలిటికల్ పార్టీలు..!

**- ప్రాధాన్యత కోల్పోతున్న ప్రచార హోరు**

**బేతంచెర్ల, మే2, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలు వచ్చాయంటే గ్రామ గ్రామనా, వీధి వీధినా రాజకీయ పార్టీల ప్రచార హోరు చిరేత్తెలా ఉండేది. దీనికి తోడు తిని తాగే వారికి పండుగ వాతావరణం కనిపించేది. అయితే ప్రస్తుత ఎన్నికల ప్రచారం ప్రాధాన్యత కోల్పోయి పోల్‌మేనేజ్ పై పొలిటికల్ పార్టీలు దృష్టిసారిస్తున్నట్లు తెలుస్తుంది. ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నాటి నుండి వార్త పత్రికలు, టీవీలతోపాటు పలు రకాల స్క్రీన్ల పై దృశ్యాలను చూపడంతోపాటు మైకుల ద్వారా విపరీతమైన ప్రచారాన్ని కొనసాగించే పొలిటికల్ పార్టీలు ఈ ఎన్నికల్లో కేవలం వాటికి నామమాత్రం ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తుంది. దీనికి తోడు ఓటర్లల్లో పెరిగిన చైతన్యం కారణంగా ఏ ఒక్క నాయకుడికి కూడా పట్టుమని పది ఓట్లు పడవని రాజకీయ పార్టీల అభ్యర్థులు గుర్తించారేమోగాని ఓటరు పైనే ఎక్కువ దృష్టిపెట్టి ప్రత్యక్ష సంబంధం పెట్టుకోవాలనే ఉద్దేశ్యంతో అభ్యర్థులు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటి వరకు ప్రచార కార్యక్రమాలకు ఏ రాజకీయ పార్టీ కూడా అంతగా ఖర్చు పెట్టడంలేదన్నది కనిపిస్తుంది. కేవలం నామినేషన్లు వేసే రోజు మాత్రమే వారి బలాబలాలను నిరూపించుకునేందుకు మద్యం, దిన కూలీ, బిర్యానిలతో జనాన్ని తరలించడం అలాగే ఆయా పార్టీల అధినాయకులు ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చినప్పుడు జనాన్ని తరలించడం మినహాయిస్తే వీధి వీధినా ప్రచారం నిర్వహించేటప్పుడు సైతం జనసమీకరణ చేయడానికి ఏ రాజకీయ పార్టీ అంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపించడంలేదు. దీనిని బట్టి చూస్తే ఓటరు మహాశయా డిమాండ్ అమాంతంగా పెరిగే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. పోల్ మేనేజ్ చేసేందుకు రకరకాల రూపాల్లో తాయిలాలను ఓటరు మహాశయులకు చేర్చేందుకు కొన్ని పార్టీలు ఇప్పటికే శ్రీకారం చుట్టగా మరికొన్ని పార్టీలు ఎన్నికలకు కొద్ది రోజుల ముందు వారి తాయిలాలను ఓటర్లకు అప్పజెప్పేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు తెలుస్తుంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో పలు రకాల పేద ప్రజలు దిన కూలీతోపాటు వివిధ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని కనీసం నెల రెండు నెలలపాటు ఉపాధి పొందేవారు. ఈ ఎన్నికలు అందుకు భిన్నంగా జరగబోతున్నాయని పలువురు భావిస్తున్నారు. అయితే ప్రచారం కోసం చేసే ఖర్చుల పై ఆధారపడే ఓటరు మహాయులు ప్రజాస్వామ్యంలో తామే ప్రభుత్వానికి యజమానులమన్న విషయాన్ని గుర్తెరిగి సేవకులుగా వచ్చే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో విజ్ఞత చూపడంతో భావితరాలకు బంగారుబాట వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడినవారు కావాలని ఆశిద్దాం.

# అక్రమ మద్యం కేసులు.. పట్టుబడిన వాలంటరీ..?

: పక్కా సమాచారంతో వాహనంపై వెళ్తున్న అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సెబ్ శాఖ

: వాలంటరీ పై కేసు నమోదు చేసిన సెబ్ శాఖ సీ.ఐ మారుతీ రావు

**ఆత్మకూరు మే 2 ప్రభాతవార్త** ఓటర్లను మద్యంతో ప్రభావితం చేసిన వాలంటరీ పై ఆత్మకూరు సెబ్ శాఖ అధికారుల దాడుల్లో ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న వాలంటరీని అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆత్మకూరు సెబ్ శాఖ సీఐ మారుతీ రావు కేసు నమోదు చేసినట్లు మీడియాకు వెల్లడించారు.. వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని కరివేన గ్రామంలో గురువారం సాయంత్రం వైసిపి పార్టీ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో గ్రామానికి చెందిన వాలంటరీ అక్రమ మద్యాన్ని తరలిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో వెంటనే సెబ్ శాఖ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేయగా ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న అక్రమం మద్యమాన్ని స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టడం జరిగిందని అన్నారు విచారణలో వాలంటరీ గా ఉండడం తెలియడంతో వాలంటరీ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఎన్నికల సమయంలో వాలంటరీలు ప్రచారాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించినప్పటికీ అధికారుల మాటలు వినకుండా అక్రమ మద్యం డబ్బును పంచే కార్యక్రమాలు చేపడితే తప్పనిసరిగా కేసులు నమోదు చేయగా తప్పదని సెబ్ శాఖ సీఐ మారుతి రావు తెలియజేశారు ఏదైనా సమాచారం ఉంటే సెబ్ శాఖ అధికారుల దృష్టికి తెస్తే వెంటనే దాడులు చేసి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు

# నియోజకవర్గాల సరిహద్దుల్లో వాహనాల తనిఖీలు..: రూరల్ సీఐ

: పాములపాడు ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం

: భానుముక్కల టర్నింగ్, బైర్లూటి సమీపంలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు

: డిఎస్పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రతిరోజు వాహనాల తనిఖీలు

: అక్రమ మద్యం డబ్బు నిషేధంపై పోలీస్ శాఖ దృష్టి



**ఆత్మకూరు మే 2 ప్రభాతవార్త** శ్రీశైలం నందికొట్కూరు రెండు నియోజకవర్గాల సరిహద్దుల్లో వాహనాలను ప్రతిరోజు తనిఖీలు చేయడం జరుగుతుందని ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషణ్ పాములపాడు ఎస్.ఐ అశోక్ ఆధ్వర్యంలో గురువారం కర్నూలు-గుంటూరు ఎన్ హెచ్ 340 %ఓ% జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా సి.ఐ ఎస్.ఐ.లు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు నియోజకవర్గాల సరిహద్దుల్లో ము మ్మ రంగ కొనసాగిస్తున్నామని తెలిపారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మండలాలలో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా అక్రమ మద్యం డబ్బును పంచి ఓటర్లను ఇబ్బందికి గురి చేస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు మండలాల పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించే విధంగా ప్రవర్తిస్తే ఎంతటి వారిపై నైనా కేసులు నమోదు చేయగా తప్పదని హెచ్చరించారు ప్రస్తుతం ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ శాఖ ఎన్నికల్ల విధుల పట్ల కీలకంగా విధులు నిర్వహిస్తున్నామని సూచించారు గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాలు మండలాల హెడ్ క్వార్టర్లలో పర్యవేక్షణ కొనసాగించడం జరుగుతుందని వివరించారు ఈ తనిఖీలలో ఆత్మకూరు పాములపాడు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బతో.. రైతు మృతి..!



**హొళగుంద, మే 2, ప్రభాతవార్త** ఎండతీవ్రత ఎక్కువగా ఉండడంతో వడదెబ్బ తగిలి బోయ కట్టె సుంకయ్య(46)అనే రైతు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. బోయ కట్టె సుంకయ్య ఆలూరులో మార్కెట్‌కు వెళ్లి తిరిగి పెద్దహ్యాట గ్రామంలోని తన నివాసానికి చేరుకున్నాడు. ఇంట్లో అస్వస్థతకు గురైన సుంకయ్యను హొళగుంద ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆదోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందడం జరిగింది. మృతుడికి భార్య ఈరమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కూతురు వున్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బంధువులు, గ్రామస్తులు కోరారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఎవ్వరు కూడా ఇంటి నుండి బయటకు రావద్దని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. ఎండతీవ్రత రోజురోజుకు అధికమవడంతో తీవ్రంగా వేడిగాలులు వీస్తున్నాయని దీంతో మనిషి శరీరంలో నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటించి ఇంట్లోనే ఉండాలని సూచించారు.

# కర్నూలు అభివృద్ధికై టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు

**కర్నూలు విద్య, మే 2, ప్రభాతవార్త:** కర్నూలు అభివృద్ధికి టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు అవసరమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో రాఘవేంద్ర బేటి అయిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి గెలుపు కొరకు జరిగిన ప్రచార కార్య క్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన నగరూరు కర్నూలు జిల్లా అభివృద్ధిపై చర్చించినట్లు పేర్కొన్నారు. సూరత్ నుంచి కర్నూలు వరకు రోడ్డు వేయడం సంతోషిస్తున్నామనా న్నరు. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయడం వల్ల కర్నూలు అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందన్నారు.



# బావ మోములో చిరునవ్వు కోసమే.. సైకిల్‌వైపు చూపు..!

**నంద్యాల, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** బావ మోములో చిరునవ్వు చూడడానికే బావమర్ది సైకిల్ వైపు చుస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన ఏవరు కాదు పాణ్యం మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారధిరెడ్డి. ఒకప్పటి పాణ్యం నియోజకవర్గంలో బనగానపల్లె, బేతంచెర్ల, వెల్దుర్తి మండలాలు ఉండేవి. అది నుండి కాటసాని, బిజ్జం వర్గానికి ఫ్యాక్షన్‌తో పాటు రాజకీయ వైరం కూడ కొనసాగుతుండేది ఈపరంపరలో తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుండి బిజ్జం సత్యనారాయణరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు రాజకీ యంగా పోటీపడేవారు. అయితే 1999 వరకు ఎన్నిసార్లు పోటీచేసినా బిజ్జం కల నెరవేరేది కాదు. 1999 బిజ్జం సత్యంరెడ్డి కుమారుడు బిజ్జం పార్థసారధిరెడ్డి రాజకీయ అరంగ్రేటం చేయడంతో తెలుగుదేశం పార్టీ పాణ్యం టిడిపి టిక్కెటు కేటాయించింది. దీంతో చిరకాల రాజకీయ ఫ్యాక్షన్ శత్రువైన కాటసానిపై బిజ్జం విజయం సాధించారు. అయితే 2004లో జరిగిన సాధారణ ఎన్నికల్లో బిజ్జం ఓటమి చెందారు. ఆసమయం లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి గాలి రాష్ట్రవ్యాప్తంగా వీచడంతో బిజ్జం పరాజయం పొందారు. దీంతో ఫ్యాక్షన్ భూతం పెల్లుమన్నది. అందులో భాగంగానే నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి సూచన మేరకు కాటసాని, బిజ్జం వర్గీయులు రాజీపడ్డారు. 1999 ఎన్నికల తరువాత 2003లో బిజ్జం



తండ్రి సత్యనారాయణరెడ్డి ఫ్యాక్షన్ పోరులో నేలకొరిగారు. తండ్రి చనిపోవడంతో ఒంటరి అయిన పాత్రుడు 2004లో ఓటమి చెందారు. రాజీ ఫార్ములాలో భాగంగా బిజ్జం పార్థసారథిరెడ్డి జీవి తాంతం పాణ్యం నియోజకవర్గానికి పోటీచేయకూడదు అనే ఫార్ములాతో రాజీకుదిరింది. అటుతరువాత చాలకాలం రాజకీయాలకు దూరంగా ఉన్న బిజ్జం హైదరాబాద్‌లో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. ఈపరంపరలో 2014, 2019 కూడ నంద్యాల పార్లమెంటుకు పోటీచేయడానికి అటు వైసీపీ, ఇటు తెలుగుదేశం పార్టీల తరుపున టిక్కెటు కోసం అశించారు. కానీ ఆశ తిరలేదు. ప్రస్తుత బనగానపల్లె టిడిపి అభ్యర్థి బీసీ జనార్థన్‌రెడ్డి బిజ్జం పార్థసారధిరెడ్డికి స్వయాన బావ 2019లో బావను గెలిపించడానికి నిర్ణయించుకోగా చివరి నిమిషంలో ఏమి జరిగిందో తెలి యదు గానీ కాటసాని రామిరెడ్డికి జై కొట్టారు. అటు తరువాత బావ బామర్దులు ఎడమొఖం పెడమొఖమ య్యారు. ఈ ఎన్నికల్లో కూడ ఎంపీ టిడిపి టిక్కెట్ కోసం బిజ్జం తీవ్ర ప్రయత్నాలు చేశారు. కానీ బైరెడ్డి శబరి రూపంలో టిక్కెట్ తను న్నకుపోయారు. బిజ్జం రాజకీయా లకు దూరంగా ఉన్నా పాత పాణ్యం నియోజకవర్గంలో, పాత కోవెలకుంట్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో నేటికి ఆయనకు పట్టు ఉంది. ఆయన ఏ పార్టీ వైపు మొగ్గుచూపి ఒకసారిచేయి ఊపితే చాలు 10 నుంచి 20 వేల ఓట్లు రాలుతాయనే వాదన ఉంది. అందులో భాగంగానే కొంతకాలంగా బావ బామర్థులు ఒకరినొకరు పలకరించు కోవడం, యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. ఈపరంపరలోనే నేడు బిజ్జం పార్థసారధిరెడ్డి తన జన్మభూమి అయిన చెన్నంపల్లెకు చేరుకోనున్నారు. అనం తరం బావ అయిన బీసీ జనార్థనరెడ్డి నేరుగా చెన్నంపల్లెకు చేరుకొని బావమర్ది అయిన పార్థసారథిరెడ్డిని పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. మొత్తం మీద బావ మోములో చిరునవ్వు చూడడానికే బావమర్ది సైకిల్‌పై పయనించడానికి నిర్ణయిం చుకున్నట్లు సమాచారం. బావమర్ది సైకిల్ ఎక్కుతారా, బావ వెళ్లి బావమర్దిని ఆహ్వానిస్తారా అనేది రేపుచుద్దాం.

# "హస్తం"లో.. అసంతృప్తి..!

(మొదటి పేజీ తరువాయి ) : గత వారంలో కర్నూలు డిసిసి కార్యాలయంలో కొందరు మహిళా కార్యకర్తలు తీవ్ర అసమ్మతి వెలిబుచ్చారు. ఒకరిద్దరు రాజీనామాలు చేస్తామని కూడా ముందుకు వచ్చారు. పార్టీలో తమకు గుర్తింపు లేకుండా ఉంటే తాము పార్టీలో కొనసాగబోమని తేల్చి చెప్పారు. ఈ పరిస్థితులలో వారిని బుజ్జగించి సర్దుబాటు చేసేందుకు డిసిసి అధ్యక్షుడు బాబురావు ప్రయత్నిస్తున్నాడు. అయితే అతని ప్రయత్నాలు డిసిసి కార్యాలయం వరకే ఉంటున్నాయి. క్షేత్ర స్థాయిలో ఫలితాలు ఇవ్వడం లేదు. కారణం ఎన్నికల బరిలో ఉన్న నాయకులు డిసిసి అధ్యక్షుడి మాటకు కట్టుబడి పనిచేయడం లేదని తెలుస్తోంది. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీలో చాలా కాలంగా ఉన్న కార్యకర్తలను కాక... సొంత కేడర్‌ను ప్రచారానికి వాడుతున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు అనే విషయంపై అనుమానాలు వచ్చే అవకాశం ఉంది. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ పేరుతో క్షేత్రస్థాయిలో పనిచేసిన వారు కార్యకర్తలా లేక తాజాగా వచ్చిన అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కాంగ్రెస్ కార్యకర్తలా అనే చర్చ జరుగుతుంది.

ఈ అసంతృప్తి డిసిసి స్థాయిలోనే కాక పిసిసి స్థాయిలో కూడా ఉందనే వాదన వినిపిస్తోంది. గడచిన పది సంవత్సరాలుగా పార్టీ నమ్ముకొని పనిచేసిన రాష్ట్ర నాయకులకే సరైన గుర్తింపు లేదని పార్టీలోని కొందరు నాయకులు చెబుతున్నారు. కొత్తగా పిసిసి అధ్యక్షురాలుగా వచ్చిన షర్మిల ఏకపక్షంగా వ్యవహరిస్తూ... గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులను పక్కన పెట్టారని చెబుతున్నారు. ముఖ్యంగా ప్రస్తుత ఎన్నికలలో సీట్లు ఇచ్చే విషయంలో ఇంతకాలం పార్టీని నమ్ముకుని... పార్టీని కాపాడుతూ వచ్చిన నాయకుల మాటకు ఎలాంటి విలువ ఇవ్వలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పిసిసి నాయకులకే కాక... డిసిసి నాయకులకు కూడా సీట్ల కేటాయింపులలో ఎలాంటి ప్రాముఖ్యత ఇవ్వలేదని సమాచారం. సాధారణంగా కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ అభ్యర్థి అంటే డిసిసి నుంచి రికమండేషన్ లెటర్స్ వెళ్లవలసిందే. కానీ ఈ దఫా డిసిసి రెఫర్ చేసిన అభ్యర్థులు చాలా తక్కువగా ఉన్నారని... సరాసరి పిసిసి చీఫ్‌ను కలిసిన వారికే సీట్లు వచ్చాయని చర్చ జరుగుతోంది. ఇది పార్టీని బలపరచడమా.. లేక బలహీనపరచడమా అని కాంగ్రెస్ పార్టీలోని కొందరు నాయకులు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు.

చాలామంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తాము పార్టీని నమ్ముకుని ఉన్నామని.. పార్టీకి విధేయులు గానే ఉంటామని.. పార్టీ బలపడేందుకు కృషి చేస్తామని.. ఇలాంటి వివాదాలు ఎన్ని వచ్చిన పార్టీలోనే ఉంటూ పార్టీ కోసం పని చేస్తామని.. పార్టీకి తిరిగి గత వైభవం తీసుకొస్తామని చెబుతున్నారు. ఇలాంటివారు పార్టీకి శ్రీరామరక్ష అనడంలో సందేహం లేదు. ఇప్పటికైనా పిసిసి మొదలు డిసిసిల వరకు పార్టీలోని నాయకులు, కార్యకర్తలలో ఉన్న అసంతృప్తిని తీసివేసి.. అందరినీ కలుపుకొని ముందుకు సాగితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గత వైభవాన్ని సంతరించుకుంటుందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్సులో చేరిన మహిళలు

నందికొట్కూరు,మే 2,ప్రభాతవార్త:
పట్టణంలోని 11వ వార్డులో నియోజకవర్గం కాంగ్రెస్సు పార్టీ అధికార ప్రతినిధి షరీఫ్ ఆధ్వర్యంలో పెద్దస్వాములు, దస్తిమాబు, మేరమ్మలతో పాటు దాదాపు 100 మంది మహిళలు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ సమక్షంలో కాంగ్రెస్సులో చేరారు. వారందరికి ఎమ్మెల్యే కండులు వేసి పార్టీలోకి ఆహ్మానించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు కాంగ్రెస్సు పార్టీతోనే సంక్షేమ పథకాలు సాధ్యమని, కేంద్రంలో, రా ష్ట్రంలో కాంగ్రెస్సును ప్రజలు కోరుకుంటున్నారని, బడుగుబలహీన వర్గాలకు అండ కాంగ్రెస్సు పార్టీనే అని ఆయన తెలిపారు. 2019లో ఆదరించిన విధంగానే మరోసారి అవకాశం ఇవ్వాలని, నిరంతర మీతోనే ఉండి మీకు సేవకుడిగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ్మా, హుశేనాళం, ఆంజినేయులు, రంగస్వామి, మున్ని తదితరులు పాల్గోన్నారు.

## తెదేపాలో చేరిన వైకాపా మద్దతుదారులు

వెల్దుర్తి,మే2,ప్రభాతవార్త
మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన వైకాపా మద్దతుదారులు గురువారం మాజీ డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి సమక్షంలో తెదేపాలో చేరారు.మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ ఆధ ్వర్యంలో వారాధి కుటుంబసభ్యులు క్రిష్ణగిరి మండలంలోని కంబాలపాడు గ్రామంలో కెఇ స్వగృహానికి వెళ్లి తెదేపా తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కెఇ క్రిష్ణమూర్తిని ఆరు శాలువ,పూలమాలలతో సత్కరించారు.అదేవిధంగా వెల్దుర్తి మండలంలోని లక్ష్మీపల్లి, చిన్నకొలుములపల్లి,సిద్దనగట్లు తదితర గ్రామాల్లో జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి,చెర్లకొత్తూరు పుల్లయ్య,యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,సూదేపల్లి జయరాముడు,ఈదుల వెంకటరాముడు,రామళ్లకోట రామక్రిష్ణ ఆచారి,వెంకటేశ్వర్లు, సుధాకర్‌గౌడ్, రామచంద్రుడు,రామాంజనేయులు,గిరి,రాఘువేంద్రగౌడ్,రాంబాబు,చందు ప్రజలను కలుసుకొని తెదేపాను బలపరచాలన్నారు.పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ శ్యాంబాబును,కర్నూలు ఎంపి అభ్యర్థి బస్తి_పాటినాగరాజును గెలిపించుకుందామని ప్రజలను కోరారు.

## ఉపాధి పనికి వెళ్లి కూలీకి అస్వస్థత



ఆస్పరి,మే 2,ప్రభాతవార్త : ఉపాధి పనులకు తీవ్రంగా ఎండలు ఉండడంతో వడదెబ్బ తగిలి ఉపాధి హామీ కూలీ అస్వస్థతకు గురైన ఘటన మండలంలోని బనవనూరు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఉపాధి కూలీ చిట్యాల ఎల్లప్ప పాండురంగారెడ్డి పొలంలో చేపట్టిన (డక్ అవుట్ పనులు) ఉపాధి పనికి వెళ్లాడు. ఈ క్రమంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో తీవ్ర అస్వస్థతకు గురై ఒక్కసారిగా కింద పడిపోయాడు. గమనించి తోటి కూలీలు వెళ్లి చూడగా ఎండవేడిమికి తీవ్ర అస్వస్థతకు గురైనట్లు గమనించారు. దీంతో తోటి కూలీలు ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పర్యవేక్షించిన వైద్యులు ఎండవేడిమికి వడదెబ్బ తగలిందని సరైన సమయంలో ఆసుపత్రికి తీసుకురావడం వల్ల ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎంపిటిసి ప్రభావతమ్మ తనయుడు హనుమంతరెడ్డి,గ్రామపెద్దలు ఉసేని, రంగన్న,చంద్ర, ప్రభాకర్‌లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిట్యాల ఎల్లప్పను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు కేంద్రం విధానాలు శాపంగా మారాయన్నారు. అస్వస్థతకు గురైన చిట్యాల ఎల్లప్పకి ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన ఆటోడ్రైవర్లు



మద్దికెర,మే 2,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలో అంబేద్కర్ కాలనీ బస్టాండ్ నందు గ్రామంలో ఉండే ఆటో డ్రైవర్లు అందరు కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రయాణికుల సౌలభ్యం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పాలకులు బస్టాండ్ పరిసరాల్లో చలివేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో ఆటో యూనియన్ సభ్యులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవా,ఉలిగప్ప,రంగడు,అనీల్,రాముడు, సురేంద్ర,నాయుడు,లాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ విజయానిన ఏవరు ఆపలేరు

-200 మంది కార్యకర్తలు వైసీపీలో చేరిక : ఎమ్మెల్యే కాటసాని

కొలిమిగుండ్ల, మే 2, ప్రభాతవార్తః
రాష్ట్రంలో మే 13న జరగనున్న ఎన్నికల్లో వైసీపీ విజయాన్ని ఏవరు ఆపలేరని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో వైఎస్సార్‌సీపీ యువ నేత పేరం నందకిశోర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఆదిరెడ్డి తదితరుల అధ్వర్యంలో 200 మంది కార్యకర_్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబుల్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీకి కంచుకోటగా ఉన్న కొలిమిగుండ్ల మండలంలో అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రతికార్యకర్త కృషిచేయాలని ఎమ్మెల్యే య కాటసాని రామిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో టిడిపి ఓడిపోవడం ఖాయమని జోష్యం చెప్పారు. ప్రతికార్యకర్త చిత్తుశుద్ధితో కృషిచేసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ విజయానికి కృషిచేయాలని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, కాటసాని ప్రసాద్‌రెడ్డి, మొబ్బు శివరామసుబ్బారెడ్డి, పేరం సూర్యనారాయణరెడ్డి, ఎంకె నాయుడు, మిర్జాపురం పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, కోటపాడు ఈశ్వరరెడ్డి, గోర్విమాన్‌పల్లి జగన్, తుమ్మలపెంట లక్ష్మీరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల గురించి మాట్లాడే అర్హత లేదు..

- రాంపురంకు వచ్చే నీటి వాటను 5 ఎత్తిపోతలకు మళ్లింపు..
- లిఫ్ట్ ఇరిగేషన్‌ల మంజూరు ఎంఎల్ఏ బాలనాగిరెడ్డిదే..



కోసిగి, మే 2, ప్రభాతవార్త
కోసిగి మండలంలో మంజూరైన ఎత్తిపోతల పథకాల గురించి ఏమి తెలియని వ్యక్తి మాట్లాడే అర్హత లేదని, అసలు లిఫ్ట్ ఇరిగేషన్ అంటే ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని సాగునీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటి మాజీ అధ్యక్షులు ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డి, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డిలు అన్నారు..గురువారం కోసిగిలో ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల పార్టీ అధ ్యక్షులు బెట్టన్నగౌడ్‌లతో కలసి శ్రీనివాసరెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం మండలం రాంపురం కాలువకు కెటాయించిన తుంగభద్ర నది నీటిని కోసిగి మండలంలోని రైతుల పొలాలకు మళ్లించి దీనికి సంబంధించి ఐదు ఎత్తిపోతల పథకాలను ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తీసుకొచ్చారని, ఇది ముందు తెలుసుకుని టీడీపి నాయకులు మాట్లాడాలని సూచించారు.. కోసిగి మండలంలోని కందుకూరు, ఐరన్‌గల్, కోసిగి ప్రాంతాల రైతులకు సాగునీరు అందించేందుకు గానూ తుంగభద్ర నది నుండి రాంపురం కాలువకు కెటాయించిన నీటి వాటను అక్కడికి వద్దనుకుని ఐదు ఎత్తిపోతల పథకాలకు అందించే దిశగా పనులు చేపట్టడం జరిగిందన్నారు.. ఎంఎల్ఏగా బాధ్యతలను చేపట్టిన బాలనాగిరెడ్డి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెంటపడి కోసిగి ప్రాంతానికి ఎత్తిపోతల పథకాలను మంజూరు చేయించడం జరిగిందన్నారు.. అయితే ఈ ఎత్తిపోతల పథకాలను తెలుగుదేశంలోనే మంజూరు చేసారని ఎంఎల్ఏ అభ ్యర్థి రాఘవేంద్రరెడ్డి తెలపడం హాస్యస్పదంగా ఉందన్నారు.. ముందు ఎత్తిపోతల పథకం అంటే ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని, ఎత్తిపోతలకు సంబందించి జీవో నెం.558 తేది.8.4.22లోనే వీటిని జగన్ ప్రభుత్వం మంజూరు చేయించడం జరిగిందన్నారు.. అయితే వీటిని తామే మంజూరు చేయించామని తెలుపుతున్న తెదేపా వారు దీనికి సంబందించి తెలుసుకుని మాట్లాడాలని, ముందుగా ఎత్తిపోతలకు సంబందించిన ప్రభుత్వ జీవోలను, వాటి కాపీలను చూపిస్తే తాము, తమ ఎంఎల్ఏ అభ్యర్థి రాజకీయ సన్యాసం చేస్తామని తెలిపారు..ఒకవేళ మేము ఈ ఎత్తిపోతలకు సంబందించిన జీవో కాపీలను చూపితే మీరు పోటీ నుండి తప్పుకోగలరా అంటూ సవాలు విసరారు.. ఇక కోసిగి మండలంలో సజ్జలగుడ్డం పంచాయతికి మజారా గ్రామమైన దేవరబెట్ట అనే ఊరు ఎంఎల్ఏ బాలనాగిరెడ్డికి తెలియదని తెదేపా వారు చెప్పడం ఎంత వరకు సమంజసమన్నారు..ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి హయాంలో గ్రామంలో ఎంతో అభివృద్ది జరిగిందని, ముఖ్యంగా మూడుసార్లు ఎంఎల్ఏగా తనను అభిమానించి బాలనాగిరెడ్డికి మద్దతును తెలిపారన్నారు.. అసలు ఎంఎల్ఏగా నిలుచున్న అభ్యర్థికి నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయో..ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయో తెలుసా అని ఎద్దేవవేసారు.. ఇప్పటికైన ఎదుటి వారి గురించి మాట్లాడేతప్పుడు ఆచితూచి మాట్లాడాలని సూచించారు.. ఈ సమావేశంలో యువనాయకులు మఠం జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజు, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ, మాణిక్యరాజు, ఉరుకుంద ఈరన్నస్వామి బోర్డు సభ్యులు బుల్లి నరసింహులు, నేలకోసిగి పశువుల లక్ష్మన్న, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పత్తికొండలో తప్పని తాగునీటి కష్టాలు..!

పత్తికొండ,మే 2,ప్రభాతవార్త
పత్తికొండ పట్టణంలోని ఆయా కాలనీల్లో ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. గురువారం పట్టణంలోని 20వ వార్డు సవారమ్మ కాలనీకి చెందిన మహిళలు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. తమకు తాగునీటి ఇబ్బందులు తీర్చాలని అధికారులతో మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ తమ కాలనీలో గత 6రోజుల నుండి తాగునీరు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. నీరు లేకపోవడంతో డబ్బులు వెచ్చించి మినీ నీటి ట్యాంకర్లు కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు తమ కాలనీ నీరందడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని తాగునీరు లేకపోవడంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నట్లు వాపోయారు. పట్టణానికి పందికోన రిజర్వాయర్ నుండి కోట్ల రూపాయలతో నీటి సౌకర్యాలు ఏర్పాటు చేశామని ప్రభుత్వ అధికారులు గొప్పలు చెబుతున్నారు తప్ప ప్రజలకు నీరు అందించకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. జలజీవన్ మిషన్ కింద రూ.కోట్లు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అధికారులు వారి కమీషన్ల కోసం కక్కుర్తి పడి పట్టణానికి తాగునీరు తీసుకురావడంలో ఘోరంగా విఫలం చెందారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని మహిళలు కోరారు.

## ఏడు వేల చీరెలు స్వాధీనం



ప్యాపిలి మే 2ప్రభాతవార్త: మండల పరిధిలోని పోతుదొడ్డి చెక్‌పోస్టు వద్ద గురువారం నిర్వహించిన వాహనాల తనిఖీలలో ఏడు వేల చీరెలను స్వాధీనం చేసుకున్నట్లు ప్యాపిలి ఎస్సై జగదీశ్వరరెడ్డి తెలిపారు. అనంతపురం జిల్లా పామిడి నుండి మహబూబ్‌నగర్ జిల్లాకు వాహనంలో చీరెలను తరలిస్తుండగా తనిఖీలు చేసి బిల్లులు లేక పోవడం వల్ల లక్షన్నర రూపాయల విలువ చేసే చీరెలను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. చీరెలకు సంబంధించి బిల్లులు చూపించి వాహనాన్ని, చీరెలను తీసుకోని వెళ్లవచ్చని తెలిపారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చెక్‌పోస్టులలో వాహనాల తనిఖీలను నిర్వహిస్తున్నామని, ఆధారాలు బిల్లులు లేకుండ తరలించే నగదు, బంగారు నగలు, చీరెలను స్వాధీనం చేసుకుని సంబంధిత అధికారులకు విన్నవిస్తామని తెలిపారు. వాహనంలో తరలిస్తున్న చీరెలను ఓటర్లను పంచడానికి తీసుకుని వెళ్ళుతున్నారా లేక వ్యాపార నిమిత్తం తీసుకుని వెళ్ళుతున్నారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. చెక్‌పోస్టుల వద్ద నిత్యం వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాం



పెద్దకడుబూరు,మే 2,ప్రభాతవార్త
మండల పరిధిలోని కంబలదిన్నె గ్రామంలో న్యూ ఎస్‌సి కాలనీలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని వైసిపి యువనేత ప్రదీప్‌రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం ఆయన వైసిపి మండల నాయకులతో కలిసి ఎస్‌సి కాలనీలో పర్యటించారు. ఎస్‌సి కాలనీకి వచ్చిన ప్రదీప్‌రెడ్డికి అక్కడున్న మహిళలు తమ కాలనీలో నీటిసమస్య తీవ్రంగా ఉందని బోరు ద్వారా వచ్చే నీరు కూడా పైప్‌లైన్లు లీకేజ్ అయ్యి కలుషితమవుతున్నా సర్పంచ్ పట్టించుకోవడం లేదని ప్రదీప్‌రెడ్డితో మహిళలు మొరపెట్టుకున్నారు. స్పందించిన ప్రదీప్‌రెడ్డి ఎన్నికలు అయిన తర్వాత కాలనీకి ప్రత్యేక పైప్‌లైన్ వేయించి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. నీటి సమస్యపై గ్రామ సర్పంచ్ నరసప్పను పిలిపించి మహిళలతో మాట్లాడించారు. లీకేజీ అయిన పైప్‌లకు తక్షణమే మరమత్తులు చేయించి నీరు కలుషితం కాకుండ చూడాలని ఆదేశించారు. నీటి సమస్య పరిష్కారానికి ప్రదీప్‌రెడ్డి హామీ ఇవ్వడం పట్ల కాలనీ మహిళలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు పురుషోత్తంరెడ్డి,రామ్మోహన్‌రెడి ్డ, చంద్రశేఖర్‌రెడ్డి, కంబలదిన్నె వైసిపి నాయకులు ఈరన్న,మారెన్న,భీమన్న,అల్లయ్య,అంజినేయ తదితరులు పాల్గొన్నారు.

## ములాఖత్ సమయాల్లో స్వల్ప మార్పులు



పత్తికొండ,మే 2,ప్రభాతవార్త : ములాఖత్ సమయాలు మార్పు చేయడం జరిగిందని సబ్‌జైలు పర్యవేక్షణ అధికారి చంద్రమౌళి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపి జైళ్లశాఖాధికారి,మంగళగిరి వారి ఉత్తర్వులు న.ం జెయుడి-2/30/2024,02-05-2024 మేరకు వేసవిలో ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున ముద్దాయిలతో మాట్లాడు వేళల్లో స్వల్ప మార్పులు చేయడం జరిగిందన్నారు. ఉదయం 8గంటల నుండి ఉదయం 11గంటల వరకు సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు సందర్శకులు ముద్దాయిలతో మాట్లాడేందు(ములాఖత్)కు అనుమతించబడునని తెలిపారు. ఈ మార్పు జూన్ 15వ తేదీ వరకు మాత్రమే వర్తిస్తుందన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమనేత దాచూరి రామిరెడ్డి

- యూటీఎఫ్ నాయకులు




బనగానపల్లె,మే2,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎన్.ప్రతాప్ ,ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాచూరి రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా యూటీఎఫ్ జిల్లా సహ అధ్యక్షులు కె.సత్యప్రకాష్ మాట్లాడుతూ అర్థ శతాబ్దంతోపాటు ఉపాధ్యాయ ఉద్యమమే ఊపిరిగా పోరాటాలే జీవితంగా రామిరెడ్డి పనిచేశారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరం పోరాటాలు కొనసాగించేవారన్నారు. యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ యు.దస్తగిరి మాట్లాడుతూ 1982లో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉపాధ్యాయుల సమస్యల పరిషా ్కరానికి సంఘాలు చేసే పోరాటాలను శాసన మండలి వేదికగా ప్రతిబింబించేవారన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు బి.సుధాకర్, సహాధ్యక్షులు కృష్ణయ్య, ఆర్థిక కార్యదర్శి ఎం.విజయ్‌కుమార్, జిల్లా కౌన్సిలర్లు ఎన్.సతీష్, మల్లికార్జున, లక్ష్మీనాయక్, కె.గోపాల్, వై.మనోహర్, కె.ఎం.నాగరాజు, కుమార్‌బాబు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎండలో పెన్షన్ కోసం

## వృద్దులు,వికలాంగులు క్యూలైన్



మద్దికెర,మే 2,ప్రభాతవార్త :
మండల కేంద్రమైన మద్దికెరలో ఉన్నటువంటి ఏకైక కెనరా బ్యాంక్ నందు వృద్దులు,వికలాంగులు పెన్షన్ల కొరకు క్యూలైన్‌లో బారులు తీరారు. ఈనెల పించన్లు ఫించన్‌దారుల ఖాతాలో వేయడం జరిగింది. అయితే మద్దికెరలో ఏకైక కెనరా బ్యాంక్ నందు వృద్దులు,వికలాంగులు ఎండలో వరుస క్రమంలో గంటల తరబడి నిలబడి వారి ఫించన్లు తీసుకోవడం జరిగింది. కొంతమంది వికలాంగులు బ్యాంకు ఖాతాకు ఆధార్ లింకు కాకపోవడంతో నిరీక్షించి తిరిగి వెళ్లవలసి వచ్చిందని వాపోయారు. పించన్ ఏ ఖాతాకు జమ అయ్యిందో అకౌంట్ నంబర్ తెలిపి ఉంటే బాగుండునని రెండు,మూడు ఖాతాలున్న వారు అంజనమ్మ,నారాయణ,రాముడులు వాపోయారు.

## బాలుడి ఆచూకి తెలపండి



ఆదోని,మే 2,ప్రభాతవార్త : తల్లిదండ్రులు మందలించారని అరవింద్ అనే 15ఏళ్ల బాలుడు ఇంటి నుండి వెళ్లిపోయాడు. కర్నూలులోని కల్లూరు మండలం గాంధీనగర్‌లో నివాసముంటున్న మాధవస్వామి,సంధ్యల కుమారుడు అరవింద్ గత మూడురోజుల క్రితం తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపానికి గురై ఇంటి నుండి వెళ్లిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఎవరికైనా తమ బాలుడి ఆచూకీ తెలిస్తే 6301147720, 9848419274, 9618121446నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు. ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



బనగానపల్లె,మే2,ప్రభాతవార్త:
మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలుకూరు గ్రామానికి చెందిన చాకలి నవీన్, కురువ సురేష్ కుమార్‌లను అరెస్ట్ చేసినట్లు నందివర్గం ఎస్ఐ పి.తిరుపాల్ గురువారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు చాకలి నవీన్, కురువ సురేష్ కుమార్‌లు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 45 మద్యం బాటిళ్లను వైన్‌షాప్ నిర్వహణకు తీసుకు వెలుతుంటే దేవనగర్ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీ చేసి మోటర్ బైక్ తో సహా మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తిరుపాల్ తెలియజేశారు.

# ప్రతి పేదవాడికి అభివృద్ధి,సంక్షేమం అందించడమే జగనన్న లక్ష్యం..!

## :- బుసేని విరుపాక్షి సోదరుడు శ్రీరాములు



**హొళగుంద,మే 2,ప్రభాతవార్త :** ప్రతి పేదవాడికి అభివృద్ధి,సంక్షేమం అందించడమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసేని విరుపాక్షి సోదరుడు శ్రీరాములు అన్నారు. గురువారం మండల పరిధిలోని నెరణికి,నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల వైసిపి నాయకులు,కార్యకర్తలు శ్రీరాములుకు ఘనస్వాగతం పలికి శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. అలాగే వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షిని గెలిపించుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదవాడు ఎదగాలంటే వైసిపికి ఓటు వేయాలన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ భగీరథుడని ప్రతినిరుపేద కుటుంబం అభివృద్ధి చేయడమే జగనన్న కర్తవ్యమన్నారు. వైసిపి పాలనలో వైద్యం,విద్య,వ్యవసాయానికి పెద్దపీఠ వేశారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు మధ్య దళారులు లేకుండ నేరుగా లబ్దిదారుల ఖతాల్లో జమవుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ పరిపాలన చూసి ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడుకు మతిభ్రమించి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. సిఎం జగన్ 58నెలల్లో 126సార్లు బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమచేశారన్నారు. 2014లో మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇప్పుడు భవిష్యత్తుకుగ్యారెంటీ అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఆరు గ్యారెంటీలుచంద్రబాబు ఎలా అమలుచేస్తాడో చెప్పడం లేదన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైకాపా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అదేవిధంగా హొళగుందలోని ఈబిసి కాలనీలో మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,మాషా అల్లా గ్రూపు సభ్యులతో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నెరణికి సర్పంచ్ తనయుడు సోమప్ప,నెరణికి తాండ,కొత్తపేట సర్పంచ్‌లు పార్వతిభాయ్,సంధ్యభాయ్,వైసిపి నాయకులు మంజునాథ్,రవిస్వామి,ఎస్‌కె గిరి,సవారన్న,వైస్ సర్పంచ్ లక్ష్మన్న,రాము,తాయప్ప,ఈరన్న,నీలకంఠ,మఠం మహేష్,కృష్ణానాయక్, గూండా నాయక్,ఎంఎ నాయక్,వినోద్‌నాయక్,ఫక్రియ తదితరులున్నారు.

## జగనన్నతోనే సంక్షేమ పథకాలు



**దేవనకొండ,మే 2,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవాలని కర్నూలు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి బివై రామయ్య,ఆలూరు అభ్యర్థి విరుపాక్షి,ఆలూరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు తెర్నేకల్ సురేంద్రరెడ్డి,వైసిపి నాయకులు కోట్ల చక్రపాణిరెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని బంటుపల్లి,చెల్లెలచెలిమిల,బండపల్లి, బేతపల్లి,పి కోటకొండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైసిపి నాయకులు,కార్యకర్తలు వారికి ఘనస్వాగతం పలికారు. పి కోటకొండలో బైక్‌లతో,ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా వారు ప్రచార రథంపై మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఓవైపు సంక్షేమము మరోవైపు అభివృద్ధితో రాష్ట్రాన్ని ముందుకు నడిపించిందన్నారు. ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందనా న్నరు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీకి ఓటు వేస్తే వినాశనం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు,నాయకులు మోహన్‌రెడ్డి,హర్షవర్ధన్‌రెడ్డి, లుముంబా,దివాకర్ నాయుడు,మద్దిలేటి నాయుడు,ప్రేమ్‌నాథ్‌రెడ్డి,రాజారెడ్డి, హనుమంతరెడ్డి,లక్ష్మన్నస్వామి, మీనిగ కృష్ణ,రంగడు,నీలకంఠేశ్వర, పెద్దలింగన్న, రామచంద్ర,కేబి నర్సి పాల్గొనా న్నరు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



**ఆదోని,మే 2,ప్రభాతవార్త :** ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ శివనారాయణ స్వామి హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని సంతెకూడ్లూరు చెక్‌పోస్టు వద్ద ఇంచార్జ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సెబ్ నాగరాజు ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేస్తుండగా కర్ణాటక మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలు ఈడిగ అంజి,బోయ వినోద్,బోయ నీలకంఠ,బండారి చిన్నల వద్ద నుండి 90ఎంఎల్ పరిమాణం గల కర్ణాటక ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ 4800టెట్రా ప్యాకెట్లు,రెండు స్కూటీలు,ఒక బజాజ్ పల్సర్,ఒక హీరో కైరిజమ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. వీటి విలువ సుమారు రూ.2లక్షలు,వాహనాల విలువ సుమారు రూ.1,80,000లు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని రూరల్‌సిఐ నిరంజన్‌రెడ్డి,ఇస్వి ఎస్‌ఐ శ్రీనివాసులు,ఏఎస్‌ఐ చంద్ర,హెడ్ కానిస్టేబుల్ బషీర్ అహ్మద్,కానిస్టేబుల్ తిప్పన్న,సుదర్శన్,రామచంద్ర,నాగేంద్ర,ప్రసాద్ తదితరులున్నారు.

## ప్రారంభమైన వేళాంగణిమాత మహోత్సవ తిరునాల వేడుకలు

**నందికొట్కూరు,మే 2,ప్రభాతవార్త:** ఈ నెల 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు పట్టణంలో వెలసిన భక్తుల ఆశాజ్యోతి, మ్రొక్కులను తీర్చే కల్పవల్లి వేళాంగణిమాత మహోత్సవ తిరునాల వేడుకలు ప్రారంభమయ్యాయి. నవదిన పూజా కార్యక్రమాలలో భాగంగా పరిశుద్ధ జపమాల, జపమాల దివ్యబలి పూజ, 9వ తేదీన వేళాంగణిమాత స్వరూపంతో సి.యస్.ఐ.పాలెం నుండి పుణ్యక్షేత్రం వరకు ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశిస్సులు పొందాలని రెక్టర్: ఫాదర్ కె.డి.జోసఫ్ తెలిపారు.



## ఉత్సవ విగ్రహాల్లా నిలిచిపోయిన ప్రాజెక్టులు -దశరథరామిరెడ్డి



**నందికొట్కూరు,మే 2,ప్రభాతవార్త:** రాయలసీమలో ప్రాజెక్టులు అని న్న ఉత్సవ విగ్రహాల్లా నిలిచిపోయాయని దీంతో రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతున్నదని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆంధోళన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా అనంతపురం, కడప, కర్నూలు ప్రాజెక్టులు సంధర్శించి గురువారం బానకచెర్ల, మల్యాల ఎత్తిపోతల పథకం, అలగనూరు రిజర్వాయర్లను, తంగడంచసీడ్ ఫారంను సాగునీటి సాధన సమితి బృందం పరిశీలించారు. అనంతరం పట్టణంలోని అలువాల కళ్యాణమండపంలో బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతు గత అయిదు సంవత్సరాలుగా అలగనూరు రిజర్వాయర్ కట్ట కుంగిపోయిన పట్టించుకోవడంలేదని, దీంతో అది పశువులపాకగా మారిందని, అలాగే గోరుకల్లు రిజర్వాయర్ ప్రమాదకర పరిస్థితిలో ఉందని దిగువ గ్రామాలు ప్రమాద పరిస్థితిలో పడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పోలవరంలో ఆదా అయ్యే జలాలు రాయలసీమ హక్కు అని అయితే మన సీమ నాయకులు సరైన సమయంలో స్పంధించకుండా వేదికపై అభ్యంతరాలు తెలుపకుండా తమ రాజకీయ లబ్ధి కోసం సీమకు అన్యాయం చేశారన్నారు. కోస్తాలో 2.50 కోట్ల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా రాయలసీమలో 20లక్షలకు కూడ సాగునీరు అందడంలేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాధన సమితి నాయకులు రామకృష్ణారెడ్డి, వాడాల చంద్రశేఖర్‌రెడ్డి, డేవిడ్, శివశంకర్‌గౌడుచ రవికుమార్, నాగకృష్ణారెడ్డి, రాంమూర్తి, మహేశ ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు లావాదేవిలపై నివేదికలు ఇవ్వండి

### -జిల్లా ఎన్నికల అధికారి డా.కె శ్రీనివాసులు



**నంద్యాల, మే 2, ప్రభాతవార్త ప్రతినిధిః** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బ్యాంకు లావాదేవిలపై ప్రత్యేక దృష్టిసారించి ప్రతిరోజు నివేదికలు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు డా.కె శ్రీనివాసులు అన్ని బ్యాంకుల రీజినల్ మేనేజర్లకు సూచించారు. గురువారం ఆయన చాంబర్‌లో బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు డా.కె శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అనుమానస్పద బ్యాంకు లావాదేవిలపై నిరంతరం పర్యవేక్షిస్తు సంబంధిత డేటాను ప్రతిరోజు లీడ్ డ్రిస్టిక్ట్ మేనేజర్ ద్వారా నివేదికలు అందజేయాలని రీజినల్ బ్యాంకు మేనేజర్లకు సూచించారు. ఒకరికన్నా ఎక్కువ 2 వేల ట్రాన్సాక్షన్స్ జరిపినట్లయితే సంబంధిత వివరాల డేటాను ఇవ్వాలన్నారు. ఒక వ్యక్తి ఖాతా నుండి లెక్కకు మించి మరో వ్యక్తుల ఖాతాలోకి జమ అయితే సంబంధిత వివరాల నివేదికలను ఇవ్వాలని సూచించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు బ్యాంకుల ద్వారా డబ్బు బదిలీపై డేటాలో నిత్యం సమర్పించాలని బ్యాంకర్లకు సూచించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీం ద్రకుమార్ యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ నరసింహారావు అన్ని బ్యాంకుల రీజినల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు చట్టాల గురించి తెలుసుకోవాలి ; సీనియర్ సివిల్ జడ్జి



**ఆదోనిలీగల్, మే02, ప్రభాతవార్త;** కార్మికులు చట్టాల గురించి తెలుసుకోవాలని, హక్కులను పరిరక్షించుకోవాలని ఆదోని సీనియర్ సివిల్ జడ్జి వై.యజ్ఞనారాయణ సూచించారు. ఈ మేరకు మే డే సందర్భంగా రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు బుధవారం మండల న్యాయసేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్మికుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ కార్మికులు లేనిదే ఎలాంటి పనులు ముందుకు సాగవన్నారు. కార్మికులు చెమట చిందించి కష్టపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రతి కార్మికుడు హక్కులను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, న్యాయవాదులు ఎం.వి.లోకేష్‌కుమార్, యు.జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైసిపిని వీడి టిడిపిలో చేరిన 150కుటుంబాలు



**దేవనకొండ,మే 2,ప్రభాతవార్త :** మండలంలోని కుంకనూరు గ్రామంలో వైసిపికి చెందిన 150 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఆలూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్,జనసేన పార్టీ ఇంచార్జ వెంకప్ప,టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్,మాజీ ఎంపిపి రామచంద్రనాయుడుల సమక్షంలో కుంకనూరు గ్రామ సర్పంచ్ గొల్ల ఈరమ్మ,లక్ష్మన్నల ఆద్వర్యంలో మాజీ సర్పంచ్ కురువ ఆంజనేయ,బండారి రామాంజిని,విద్యాకమిటీ చైర్మన్ గోపిరంగస్వామి,జంగిలి శంకర్,జంగిలి పెద్ద గౌడప్పలతో పాటు మరో 150కుటుంబాలు వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉచ్చీరప్ప,బడిగింజల రంగన్న,కప్పట్రాళ్ల మల్లికార్జున,మలకన్న, రామారావునాయుడు,మల్లికార్జునగౌడ్,ఈదుల దేవరబండ సుభాన్,రాజశేఖర్‌గౌడ్,రాజగోపాల్‌గౌడ్,రాజాసాబ్,గిడ్డయ్యగౌడ్,పెద్దయ్య,మస్తాన్,వీరాంజనేయులు,కుమ్మరి కృష్ణ,నాగేష్,తిమ్మప్ప,చిన్న రాముడు,లతీఫ్, బిజెపి,జనసేన నాయకులు రవి,బడేసాబ్,వీరేష్,జగదీష్ పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన అబ్జర్వర్ హిమాన్ష్ శంకర్ త్రివేది



**బేతంచెర్ల,మే2,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అబ్జర్వర్ హిమాన్ష్ శంకర్ త్రివేది గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక పోలీస్ అధికారులతో పోలింగ్ బూత్‌ల వివరాలు, ఇప్పటి వరకు నమోదు చేసిన కేసులు, పట్టుబడిన వాహనాలు, నగదు, ఇతర వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించడం జరిగింది. దాదాపు రెండు గంటలపాటు స్టేషన్‌లో వివిధ రికార్డులను పరిశీలించడంతోపాటు అధికారులకు పలు రకాల సూచనలు చేయడం జరిగింది. ఆయనతోపాటు సీఐలు ప్రీతమ్‌రెడ్డి, రాకేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పదవతరగతి చిన్నమార్కులిస్టులు అన్‌లైన్లో

**నంద్యాల విద్య, మే 2, ప్రభాతవార్తః** ఇటీవల పదవతరగతి పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. వాటికి సంబంధించి షార్టు మెమోలను అన్‌లైన్‌లో ఉంచినట్లు రాష్ట్ర పరీక్షల డైరెక్టరు దేవేందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. అయా పాఠశాలలకు సంబంధించి విద్యార్థుల లాగిన్‌లో అయా పాఠశాలల్లో విద్యార్థుల హాల్‌టిక్కెట్ నంబరును ఎంటర్‌చేసి సర్టిఫికెట్‌లను పొందవచ్చున్నారు. సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులచే అటెస్ట్ చేయించుకొని విద్యార్థులు ఉపయోగించుకోవచ్చని ఆయన అదేశించారు.

## వైసీపీకి గుడ్‌బై చెప్పిన ఏపీ ఐ ఎం ఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డా.జి.రవికృష్ణ



**నంద్యాల, మే 2, ప్రభా తవార్త ప్రతినిధిః** ఐ ఎం ఏ రాష్ట్రశాఖ యాక్షన్ కమిటీ చైర్మన్ డా.గుర్రాల రవికృష్ణ హైదరాబాద్‌లో చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరా రు. నంద్యాలకు చెందిన ప్రముఖ వైద్యుడు ఐఎంఏ రాష్ట్రశాఖ మాజీ అధ్యక్షుడు, వివిధ స్వచ్ఛంద సేవా సం స్థల నిర్వాహకుడు డా.జి. రవికృష్ణ పార్టీలో చేరడంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొంటున్నా రు. ఈసందర ్భంగా డా.జి. రవికృష్ణ మాట్లాడుతూ ఎన్డియే కూటమి ప్రజాగళం మేనిఫెస్టోతోనే ప్రజాసంక్షేమం జరుగుతుందన్నారు. గాడితప్పిన పాలనను దారికి తెచ్చే సామార్థ్యం చంద్రబాబుకే ఉందని పేర్కొన్నారు.

## ఎన్నికల నియమావళి ప్రతిఒక్కరు పాటించాలి

### :- ఎస్‌డిపిఓ శివనారాయణస్వామి

**ఆదోని,మే 2,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఎన్నికల నియమావళి పాటించాలని ఆదోని ఎస్‌డిపిఓ శివనారాయణస్వామి సూచించారు. గురువారం పట్టణంలోని ఇందిరానగర్‌లో రామాలయం దేవాలయం ముందు రాబోవు ఎన్నికల సందర్భంగా ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కమీషన్ జారీ చేసిన ఎన్నికల ప్రవర్తన నియమావళి,వాటిని ఉల్లంఘించడం వల్ల జరిగే పరిణామాలు గురించి ప్రజలందరికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఎంసిసి టీం ఇంచార్జ అనుపమ,టుటౌన్ సిఐ, బిఎల్‌ఓలు,ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

